# ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







**చీరాల,పెన్ పవర్,మార్చి 30**

విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది సందర్భంగా చీరాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉగాది వేడుకలు జరిగాయి. పంచాంగ శ్రవణం శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకి ఉగాది పచ్చడిని అందజేశారు. అనంతరం చీరాల నియోజకవర్గ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చీరాల నియోజకవర్గ ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు**

**బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్...**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మర్చి 30:**

బాపట్ల జిల్లా ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ సందర్భంగా అల్లాహ్ తన కరుణతో అందరినీ దీవించాలని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆకాంక్షించారు. అందరికీ ఆరోగ్యం, శ్రేయస్సు, ప్రశాంతత లభించాలని కోరారు. రంజాన్ మాసం జీవితాల్లో వెలుగు నింపాలనీ, ప్రేమ, శాంతి, సామరస్యాన్ని అందించాలనీ కోరారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆయన ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో మన హృదయాలను శుద్ధి చేసుకోవాలని, విజయానికి మార్గం సుగమం కావాలని ఆయన అభిలషించారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు మండలనేని చరణ్‌తే

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 30**



చిలకలూరిపేట : శ్రీ విశ్వావసు నామ ఉగాది సందర్భంగా జనసేనికులకు, వీర మహిళలకు, ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆశయాలతో, కొత్త సంకల్పాలతో జీవన ప్రయాణాన్ని మొదలు పెట్టి, అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఉగాది మీ జీవితాన్ని ఆనందం, ఆరోగ్యం, శాంతితో నింపాలని, ప్రజలకు విజయాలు, సంతోషాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంతో జనసైనికులు పయణించాలని, ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల ఆకాంక్షల మేర కూటమి ప్రభుత్వం ఏర్పడిందని, పాత కష్టాలు పోయి సుఖసంతోషాలతో ప్రజలు ఉగాది పండుగను జరుపుకోవాలని కోరారు.

# బాపట్ల లో మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న శ్రావణ్ కుమార్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

## -పాస్టర్. కె. గమలియేల్





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 30:**

దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న బాపట్ల మండలం కొండుబోట్ల వారి పాలెం కు చెందిన శ్రావణ్ కుమార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పాస్టర్. కె. గమలియేలు అన్నారు. పాస్టర్ గమలియేలు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం స్థానిక జగన్నాధపురం లోని “ఇండియా పెంతుకొస్తు దేవుని సంఘ” సభ్యులు దగ్గుమల్లివారిపాలెం , అంబేద్కర్ సెంటర్, పాత బస్టాండ్ మీదుగా శాంతి యుత ర్యాలీ నిర్వహించి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ గమలియేలు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల 24వ తారీఖున అనుమానస్పద స్థితిలో మృతి చెందారని ఈ విషయమై ముమ్మరమైన దర్యాప్తు జరుగుతున్న దుష్ట్యా సోషల్ మీడియాలో ప్రవీణ్ మరణం గురించి ఎలాంటి అభ్యంతరకరమైన పోస్ట్ పెట్టారాదని, అనుచిత వ్యాఖ్యలు చేయకూడదని స్వయానా మన రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం మంత్రి సైతం ప్రజలను కోరినా శనివారం బాపట్ల కొండుబోట్ల వారి పాలెం కు చెందిన శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి పాస్టర్ ప్రవీణ్ మద్యం సేవించి బండి నడుపుతూ యాక్సిడెంట్ లో చనిపోయాడని సోషల్ మీడియాలో క్రైస్తవులను కించపరిచేలా కేసును తప్పు ద్రోవ పట్టించేలా యావత్ క్రైస్తవ సమాజాన్ని పాస్టర్లను అవమాన పరచేలా పోస్ట్ చేశాడన్నారు. ప్రశాంత వాతావరణం లో ఉండే బాపట్లలో సోషల్ మీడియా ద్వారా శ్రావణ్ అనే వ్యక్తి చేసిన అనుచిత వ్యాఖ్యలు మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు రేపేవిందంగా ఉన్నాయని కాబట్టి అలాంటి వ్యాఖ్యలు చేసిన శ్రావణ్ కుమార్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పాస్టర్. కె. గమలియేలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక జగన్నాధపురం ప్రజలు ఇండియా పెంతుకొస్తు సంఘ సభ్యులు కూచిపూడి బాబురావు, దాసరి విక్టర్, ఓనేసీము, దేవదత్తు రాఘవరావు, గడ్డం సీమోను, సలగల బ్లేస్సి మండే. సంసోను, జాకబ్ జక్సీ తదితర సంఘస్తులు పాల్గొన్నారు.

# రుణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**చీరాల,పెన్ పవర్,మార్చ్ 30**

ద్వారా 10 లక్షల రూపాయల చెక్కును పెద్ది పద్మావతి గారికి, ద్వారా 3 లక్షల రూపాయల చెక్కును చిల్లర ఆదిలక్ష్మికి అందజేసిన శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వశక్తితో నిలబడాలనుకునే నిరుద్యోగులకు పథకం ద్వారా రూ.లక్ష నుంచి 50 లక్షల వరకు రుణాన్ని 35 శాతం వరకు రాయితీ ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం భారతదేశంలోని గ్రామీణ, పట్టణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకమే ఈ అలాగే ద్వారా ప్రధానంగా ఆహార ప్రాసెసింగ్ రంగంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి , బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ , సామర్థ్య నిర్మాణం మరియు పరిశోధన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు మద్దతు,స్వయం సహాయక సంఘాలకు, పథకం ఆహార ప్రాసెసింగ్‌లో నిమగ్నమైన సభ్యులకు చిన్న పనిముట్లు మరియు పని మూలధనాన్ని కొనుగోలు చేయడానికి సీడ్ క్యాపిటల్‌ను అందిస్తుంది. సీడ్ క్యాపిటల్‌ను సమాఖ్య స్థాయిలో అందిస్తారు, దీనిని ద్వారా సభ్యులకు రుణంగా అందిస్తారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి స్వయం శక్తితో నిలబడాలి అని అనుకునే యువతను ప్రోత్సహించాలని ఏపీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో పినాకిని గ్రామ బ్యాంక్ మేనేజర్ సుభాషిని చీరాల ఏపీఎం మధుసూదన్ రావు వేటపాలెం ఏపిఎం అంజి బాబు గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమాజంలోని అనుమానాలు నివృత్తి చెయ్యండి..

## ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతికి చీరాల పట్టణంలో క్రైస్తవుల భారీ శాంతి ర్యాలీ..



**చీరాల,పెన్ పవర్,మార్చ్ 30**

క్రైస్తవ మత బోధకుడు ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవ సమాజంలోని ప్రజలకు పలు అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వం చిత్తశుద్ధితో నిస్వార్థంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని పలువురు క్రైస్తవ సంఘ నాయకులు అన్నారు. ఆదివారం క్రైస్తవ మత బోధకుడు ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిలో నిజాలు తేల్చాలని కోరుతూ చీరాల ప్రాంత క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ పరులకు హాని చేయని క్రైస్తవులపై సోషల్ మీడియా వేదిక గా జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టలన్నారు. రాజ్యాంగం దేశ పౌరులకు కల్పించిన హక్కులను కాలరాస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రైస్తవ మత బోధకుడు ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవ సమాజంలోని ప్రజలకు పలు అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వం చిత్తశుద్ధితో నిస్వార్థంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికి తియ్యాలని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కు ను దుర్వినియోగం చేస్తూ ఉద్రిక్తతలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో క్రైస్తవ్యనికి ఆటుపోట్లు కొత్తేమీ కాదని ఒక ప్రవీణ్ మరణిస్తే వేలమంది క్రైస్తవ బోధకులు పుట్టుకొస్తారని అన్నారు. ముందుగా సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చి వద్ద నుంచి బయల్దేరిన శాంతి ర్యాలీ మజీద్ సెంటర్,నెహ్రూ కూరగాయల మార్కెట్ మీదుగా గర్ల్స్ హైస్కూల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ గడియార స్తంభం సెంటర్ వద్ద కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చి సంఘ కాపరులు రెవరెండ్ పిల్లి దేవదాసు, పోపురి నాని బాబు,అనిల్ ప్రభు, పాస్టర్ రాజేష్,చర్చి చైర్మన్ డేట అశోక్ కుమార్,దేట దివాకర్, యాంద్ర పాటి సంగీతరావు,మార్పు గ్రెగొరీ,మల్లెల బుల్లిబాబు, బోనిగల పేతురు బాబు, పట్టెం డేవిడ్ రాజు,మార్పు దిన రాజు,వేల సంఖ్యలో క్రైస్తవ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు..




## నూతన పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన మాజీ శాసన మండల సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్





**పెన్ పవర బ్యూరో బాపట్ల మార్చి 30**

కర్లపాలెం జాతీయ రహదారి పక్కన శ్రీ షణ్ముఖ ఫ్యూయల్ స్టేషన్ ను మాజీ ఎమ్మెల్సీ ,బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ రిబ్బిన్ కట్ చేసి,వాహనాలకు ఆయిల్ కొట్టి ప్రారంభించారు.ఉగాది రోజున ప్రారంభించుకోవడం అభినందనీయమని నిర్వాహకులు సురేషను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి, ఎంపీపీ యారం వనజ ,సురేష్ బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ పరమానంద కుమార్ తదితరులు పాల్గొన్నార

## జనసేన పార్టీలో చేరిన బట్టువారిపల్లి గ్రామ సర్పంచ్



**పెన్ పవర్ కారంపూడి మార్చి 30**

కారంపూడి మండలం బట్టువారిపల్లి గ్రామం లోని సర్పంచి అయినటువంటి ఏరువా రమేష్ బాబు మరియు కొంత మంది నాయకులు ఏరువ శ్రీరాములు సత్యానందం నల్లబోతుల వెంకటేష్ కూరపాటి పాపారావు తదితులు జనసేన పార్టీలో చేరడం జరిగింది మాచర్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి నియోజకవర్గ సమ్వయకర్త బూసా రామాంజనేయులు గారి ఆధ్వర్యంలో బట్టువారిపల్లి గ్రామ జనసేన పార్టీ నాయకుల ససారథ్యంలో గ్రామానికి చెందినటువంటి సర్పంచ్ మరియు మరి కొంతమంది దళితులు ఈరోజు వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేసానుపల్లి కృష్ణ బాబు గారు ఉపాధ్యక్షులు కామేపల్లి ఏడుకొండలు గారు మండల ప్రధాన కార్యదర్శి సంక సోమయ్య గారు షేక్ సైదావలి గారు పినరతి నాగేంద్రబాబు గారు బట్టువారిపల్లి గ్రామ అధ్యక్షుడు చిన్నం హేమంత్ గారు తలిశెట్టి మణికంఠ వీర మహిళలు గ్రామ జనసేన పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**వైవి సాయికిరణ్.**

**పామూరు, పెన్ పవర్, మార్చి30**

మండల ముస్లిం సోదరులకు యదాల జ్యువెలర్స్ అధినేత, పట్టణ ఉపసర్పంచ్, వై వి సాయి కరణ్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు .పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజులు పాటు భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాసాలు ఉండడం విశేషమన్నారు .మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం ఆధ్యాత్మికత ,మత సామరస్యం ,సోదరభావం ,దాన గుణం కలిగి పవిత్ర రంజాన్ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అల్లా దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని వై వి. సాయికిరణ్ కోరుకుంటున్నట్లు తెలిపారు .

